# కర్నూలు | నంద్యాల వార్త

25 మార్చి 2023 శనివారం పేజీలు 4


## అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్ట్..

- కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇద్దరు దొంగలు అరెస్ట్....
- ఒకరు పరారీ... ఫేక్ కార్డులతో మోసాలు, దొంగతనాలకు పాల్పడిన వైనం
- రూ.30 లక్షలు విలువచేసే బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం
- ఒక కారు సీజ్ చేసిన త్రీటౌన్ పోలీసులు
- వివరాలు వెల్లడించిన డీయస్పీ వినోద్‌కుమార్



ఆదోనిటౌన్, మార్చి24, ప్రభాతవార్త ; కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, గోవా, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగస్థులమంటూ ఎవరూ లేని సమయంలో ఇంటి తాళాలను పగలగొట్టి చోరీ చేసిన అంతర్ రాష్ట్ర ముగ్గురు దొంగల్లో ఇద్దరు దొంగలను ఆదోని త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. కర్నూలు, ఆదోని, చిప్పగిరి, మాధవరం ప్రాంతాల్లో దొంగతనాలు చేసిన రూ.30 లక్షలు విలువచేసే బంగారం, వెండి ఆభరణాలను, ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో స్వాధీనం చేసుకున్న 500 గ్రాముల బంగారం, 475 గ్రాముల వెండి ఆభరణాలను, సీజ్ చేసిన ఒక కారు, ఇద్దరు దొంగలను డీయస్పీ వినోద్‌కుమార్ విలేకరుల ఎదుట హాజరుపరిచి వివరాలు వెల్లడించారు.

● వివరాలు 2లో

## కులమతాలకు.. అతీతంగా పండుగలు..!

- శ్రీరామనవమి, రంజాన్ పురస్కరించుకొని పీస్ కమిటీ సమావేశం
- ప్రశాంతతకు భంగం వాటిల్లితే చర్యలు : జిల్లా ఎస్పీ

**నంద్యాల క్రైం, మార్చి 24, ప్రభాతవార్తః**

కులమతాలకు అతీతంగా పండుగలు సోదరభావంతో కలిసి మెలసి ఐక్యతతో మెలిగి పండుగలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రమణ, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి పీస్ కమిటీతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. హిందూ, ముస్లిం మత పెద్దలు శాంతిభద్రతల విషయంలో పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్పీ కోరారు. రంజాన్ మాసంలో ఉపవాసం ముగింపుకు రాత్రివేళ హోటల్స్ మూసివేసి ఉదయం 4 గంటలకు తెరుచుకునేలా అనుమతి ఇవ్వాలని ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎస్పీ పోలీస్ అధికారులకు అదేశాలు జారీచేశారు. ఈద్గాల వద్ద, పార్కింగ్ స్థలాలు కూడ ఏర్పాటు చేయాలని సూచించారు. చట్టాన్ని గౌరవించాలే తప్పా ఏవరు అతిక్రమించరాదని హెచ్చరించారు. ప్రజలు వదంతులను ఎప్పుడు నమ్మవద్దని తెలిపారు. కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐ కృష్ణయ్య, ఎస్‌బి సిఐ దస్తగిరి, టూటౌన్ సిఐ ప్రభాకర్‌రెడ్డి, తాలూక రూరల్ సిఐ రవీంద్ర, త్రీటౌన్ ఎస్ఐ నగీనా తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ పవిత్ర మాసం..!

- ముస్లింలు ఉపవాస దీక్షలు ప్రారంభం
- భక్తిశ్రద్దలతో నమాజ్‌లు, సేవాతత్పరత
- ఉపవాస దీక్షలకు మసాద్‌లలో ప్రత్యేక ఏర్పాట్లు



ముస్లింల పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైంది. రంజాన్ ఇస్లామిక్ క్యాలెండర్లో 9వ నెల. ఈ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షలు చేపట్టడం ఆనవాయితీ. ఈ మాసంలో పవిత్ర ఖురాన్ అవతరించింది. నేటి నుంచి నెల రోజుల పాటు ముస్లింలు దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. ఈ పండుగ క్రమశిక్షణ, దాతృత్వం, మతపరమైన ఆలోచనల కలయిక. తెల్లవారు జామున లేచి తిన్న తర్వాత రోజంతా ఉపవాసం ఉంటారు. మళ్లీ సూర్యాస్తమయంలోనే దీక్ష విరమిస్తారు. ఉదయం భోజనాన్ని సహర్ అని, సాయంత్రం భోజనాన్ని ఇఫ్తార్ అని అంటారు. ఇలా రోజుకు 13 గంటల పాటు అబద్దాలు చెప్పకుండా, దూషించకుండా, అవమానించకుండా, కోపానికి గురికాకుండా కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తారు. ప్రతి ముస్లిం ఉపవాస దీక్షలు పాటిస్తారు. చెడు నుండి దూరంగా ఉండండి మరియు మంచిని అనుసరించండి. 2023 రంజాన్ మాసంలో ప్రతి ఒక్క ముస్లిం ఉపవాస దీక్షను కొనసాగిస్తారు.

**కర్నూలు, ప్రభాతవార్త :**

ఇస్లాం మతం ఆచారాల ప్రకారం, ఉపవాసాన్ని విరమించడానికి, ఉపవాసం ప్రారంభించే ముందు సెహ్రీ, ఇఫ్తార్ నిర్వహిస్తారు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం, రంజాన్ తొమ్మిదో నెలలో.. అది కూడా చంద్రుడు కనిపించిన తర్వాతే ప్రారంభమవుతుంది. ముస్లిం మత విశ్వాసాల ప్రకారం రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలను పాటించాలి. వీటిని మూడు అష్రాలుగా విభజించారు. తొలి పది రోజుల ఉపవాస కాలాన్ని రహ్మత్ అని, రెండోసారి వచ్చే 10 రోజుల కాలాన్ని బర్కత్ అని, చివరి 10 రోజుల్లో వచ్చే ఉపవాస కాలాన్ని మగ్ఫిరత్ అని అంటారు. ఇదిలా ఉండగా ఈసారి రంజాన్ ఉపవాస దీక్షలు ఎప్పుడు ప్రారంభం కానున్నాయి.. రంజాన్ మాసం ప్రారంభం అయ్యిందంటే చాలు ముస్లింలందరూ ఉపవాస దీక్షలను ప్రారంభిస్తారు. అరబిక్ నిఘంటువులో ఉపవాసాన్ని సౌమ్ అని అంటారు. ఫార్సీలో ఉపవాసాన్ని రోజా అని అంటారు. ఈ ఏడాది పవిత్ర మాసం మార్చి 23వ తేదీ గురువారం నుంచి ప్రారంభమవుతుంది. ఇది ఉదయం సెహ్రీతో ప్రారంభమవుతుంది. సాయంత్రం ఇఫ్తార్‌తో ఉపవాసాన్ని విరమిస్తారు. ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం, సూర్యోదయానికి ముందు అంటే ఉదయం ఫజ్ర్ ఆజాన్‌తో ప్రారంభమవుతుంది. ఈ సమయంలో సెహ్రీ ప్రారంభమవుతుంది. అంటే రంజాన్ మాసంలో సూర్యోదయానికి ముందే ఆహారం తీసుకుంటారు. దీన్నే సెహ్రీ అంటారు. ఈ సెహ్రీ సమయం ముందుగా నిర్ణయించబడుతుంది.

● వివరాలు 2లో

## బాల్య వివాహాలు చట్టరిత్యానేరం..!

**బాలికను ఐసిడియస్‌కు అప్పగింత..**



బాల్య వివాహాల వలన ప్రమాదమని.. మానసికంగా పరిపక్వత చెందకుండా బాల్య వివాహాలు చేయడం వలన శారీరక ఇబ్బందులతోపాటు కుటుంబంలో కూడా కొన్ని ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని తెలిసినా.. పేదరికం వల్లనో మరి ఏఇతరకారణాలచేతనో ఆడపిల్లల తల్లిదండ్రులు ఎవరికో ఒకరికి కట్టబెట్టి బరువువు దించుకుందామనే రీతిలో తల్లిదండ్రులు ఉన్నారన్నారు.. అందుకు నిదర్శనంగా ముక్కుపచ్చలారని 13 ఏళ్ల వయసున్న అమ్మాయిని.. 34 ఏళ్ల వయసున్న యువకునికి ఇచ్చి పెళ్లి చేశారు అమ్మాయి తల్లితండ్రులు.. ఈ సంఘటన కోయిలకుంట్ల పట్టణంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే..

2లో

**కోవెలకుంట్ల, ప్రభాతవార్త :**



## హెల్మెట్ తో బైక్ ర్యాలీ..!

- : హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి...
- : రోడ్డు భద్రతలో భాగంగా ప్రజలకు అవగాహన...
- : జిల్లా ఎస్పీ సిద్దార్ధ్ కౌశల్

**కర్నూలు క్రైమ్, మార్చి, 24, ప్రభాతవార్త ః**

కర్నూలు నగరంలోని పోలీస్ కార్యాలయం కొండారెడ్డి బురుజు నుండి పోలీసులు హెల్మెట్ ధరించి బైక్ పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ హాజరై హెల్మెట్ ధరించి బైక్ పై కలెక్టర్ కార్యాలయం వద్దకు రైడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు హెల్మెట్లు ధరించి కర్నూలు పట్టణంలో ద్విచక్రవాహనాలపై తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ హెల్మెట్ ర్యాలీ కంట్రోల్ రూమ్ మీదుగా కిడ్స్ వర్డల్ రాజ్ విహార్ నుండి కలెక్ట రేట్ కు చేరుకున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత పై ప్రజలకు అవగా హన కల్పించాలని ప్రభుత్వం మరియు డిజిపి ఆదేశాల మేరకు ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. అందులో భాగంగా గత 3 ఏళ్ళల్లో కర్నూలు జిల్లాలో 2021లో 361 మంది రోడ్డు ప్రమాదా లలో చనిపోగా 700పైగా మంది గాయ పడ్డారన్నారు. 2022లో 357మంది చనిపోగా 706మంది గాయపడ్డారన్నారు. 2023లో ఇప్పటివరకు 45 మంది చనిపోగా 109 మంది గాయ పడ్డారన్నారు. ఈ విధంగా రోడ్డు ప్రమాదాలు జరిగి మరణిస్తే వారి పై ఆధారపడిన కుటుంబాల పరిస్థితి ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. ఆర్థికంగా సామాజికంగా మానసికంగా ఒత్తిడి గురవుతారన్నారు. కాబట్టి ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. 70 శాతం రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనాల ప్రమాదాలే ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రమాద సమయంలో తలకు దెబ్బలు తగలడం వలనే ప్రాణాలను కోల్పోతున్నారని దీనికి హెల్మెట్ ధరించకపో వడమే ప్రధాన కారణమన్నారు. నేను ఎస్పీఐనా ద్విచక్ర వాహనం నడిపేటప్పుడుకచ్చితంగా హెల్మెట్ ధరిస్తానని తెలియజేశారు. పోలీసు శాఖలో బైక్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ట్రాఫిక్ మిత్ర అనే కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడి నట్లు కనబడితే ఫోటో తీసి కర్నూలు ట్రాఫిక్ మిత్ర పోర్టల్ కు పంపే విధంగా ఏర్పాటు చేశామన్నారు. ఎవరికి వారు తమ భద్ర తకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అందువలన సురక్షితంగా ఉంటారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు కర్నూలు జిల్లా పోలీసుశాఖ తరఫున ప్రజలందరికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కళాశాలల విద్యార్థులు యువత ప్రజలు చిన్న దూర ప్రయాణా లకు వెళ్ళినా కూడా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించి బైక్ నడిపే ప్రతి ఒక్కరూ సమాజంలో హీరో అవుతారన్నారు. హెల్మెట్ ధరించకుండా బైక్ నడిపితే ఏదైన ప్రమాదం జరిగితే త్వరగా జీరో అయిపోతారన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యాలను చేరుకోవాలన్నారు. బైక్ నడిపేటప్పుడు హెల్మెట్లు కార్లు నడిపినప్పుడు సిట్ బెల్టుల తప్పని సరిగా ధరించాలని చరవాణి సెల్ ఫోన్లు మాట్లాడుతూ వాహ నాలు నడపవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ట్రాఫిక్ డిఎస్పీ నాగభూషణం కర్నూలు పట్టణ డిఎస్పీ కెవి మహేష్ కర్నూలు పట్టణ సిఐలు శంకరయ్య శ్రీనివాసులు తబ్రేజ్ తిమ్మారెడ్డి శ్రీనివాసులు ఎస్సైలు పోలీసు సిబ్బంది సుజికి షోరూమ్ బజాజ్ ఎంజి బ్రదర్స్ ఎస్ ఎస్ హోండా వాసవి హోండా సస్యహీరో టివిఎస్ షోరూమ్ లకు చెందిన మెకానిక్స్ సిబ్బంది 500 మంది వరకు తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెల బినామి అక్రమణలపై విచారణకు ఆదేశం : ఈఓ లవన్న



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి24, ప్రభాతవార్త :**

శ్రీశైలందేవస్థానంలో గంటామఠం, బీమ శంకర మఠం సమీపంలో నివాసం ఉండి చనిపోయిన, ఊరు విడిచి వెళ్లిపోయిన వారి గుడిసెలను కొందరు బినామిలతో అక్రమణలకు ప్రయత్నిస్తున్న విషయంపై శ్రీశైలం దేవస్థానం ఈఓ ఎస్.లవన్న రెవిన్యూ అదికారులను విచారణకు ఆదేశించినట్లు విశ్వసనీయ సమాచారం. శుక్రవారంనాడు వార్త తెలుగు జాతీయ దినపత్రికలో శ్రీశైల మల్లన్న నీచెంత కంచే చేనుమేస్తుందా..!? నిరుపేదల గుడిసేలే స్వాహకు సన్నద్ధమా..? కాలిగుడిసే వేస్తె బినామిపాగా..? అనే కథనం వెలువరచిన సంగతి పాఠకులకు విధితమే. వాస్తవ విషాయాలను తెలుసుకునేందుకు రెవిన్యూ విభాగం అదికారులు సంఘటన స్థలికి వెళ్లి విచారణ నిర్వహించి ఉన్నాతా దికారికి నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిసింది. ఆదికారుల నివేదికలో ఎటువంటి విషారాలను అందజేస్తున్నారో వెల్లడి కావాల్సి ఉంది. నివేదిక అనంతరం దేవస్థానం ఈఓ లవన్న ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారో వెచి చూడాల్సి ఉంది.

## వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టండి

**: జిల్లా కలెక్టరు**



**నంద్యాల టెక్కె, మార్చి 24, ప్రభాతవార్తః**

రాబోయే వేసవి దృష్ట్యా జిల్లాలో ఎలాంటి తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. కలెక్టరేట్‌లోని సెంటనరీహాల్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో తాగునీటి సరఫరా వడగాలులు తదతర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జేసి టి. నిశాంతిలతో కలిసి కలెక్టరు మాట్లాడుతూ ఎండిపోయిన బోర్లకు మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని పాఠశాలలు గ్రామాల్లో ఆర్వో ప్లాంట్‌లను గుర్తించి మరమ్మత్తులు చేయించాలన్నారు. పట్టణంలో మరమ్మత్తులకు గురైన మూడు పవర్ బోర్లను తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్‌ను అదేశించారు. పారిశుద్ధ్య పనులతో పాటు దోమల నివారణకు పటిష్ట చర్యలు తీసుకొని ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించి వాటర్‌ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేయాలన్నారు. గ్రామాల్లో ఇఓఆర్డీలు, పంచాయితీ సెక్రెటరీలు పారిశుద్ధ్య పనులు తనిఖీచేసి విషజ్వరాలు ప్రభలకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. అలాగే వడగాల్పుల బారీన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని చలివేంద్రాలు, చలువపందిర్లను ఏర్పాటు చేయాలని అదేశించారు. ఈసమావేశంలో అడిషనల్ ఎస్పీ రమణ, ఆర్‌డబ్ల్యుఎస్ఇ మనోహార్, జడ్పీ సిఇఓ సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, డిపిఓ శ్రీనివాసులు, డిఆర్‌డిఏ పిడి శ్రీదర్‌రెడ్డి, డ్వామా పిడి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పశులపాక దగ్ధం.. 8 బర్రెలు మృతి..!

- రూ.8 లక్షల మేర నష్టం
- రూ.20 వేలు ఆర్థికసాయం చేసిన శిల్పా భువనేశ్వర్‌రెడ్డి



**బండిఆత్మకూరు, మార్చి 24, ప్రభాతవార్తః**

మండలంలోని లింగాపురం గ్రామంలో పశులపాకలో విద్యుత్‌షాట్ సరూ క్యూట్ జరిగి అగ్నికి అహుతి అయిన ఘటనలో 5 పాడిగేదెలు, 3 దూడలు సజీవదహనం అయ్యాయి. 10 గేదెలకు తీవ్రంగా గాయపడ్డాయి. ఈఘటన గురువారం అర్థరాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి భూమా ప్రతాపరెడ్డి గ్రామ సమీపంలో పశులపాక ఉంది. నిన్నఅర్థరాత్రి పశులపాకలో హఠాత్తుగా మంటలు చేలరేగాయి. క్షణాల్లో పశుపాక అంతా మంటలు వ్యాపించడంతో అందులో పశువులు బయటకు వచ్చేందుకు వీలులేకుండా పోయింది. రాత్రి సమయం కావడంతో గ్రామం వెలుపల నిర్మాణుష ప్రదేశంలో పాక ఉండడంతో మంటలను సరైన సమయానికి ఏవరు గుర్తించక పోవడంతో పాకలో ఉన్న 8 పశువులు అక్కడికక్కడే మృతిచెందగా 10 పశువులు తీవ్రంగా గాయపడ్డారు. పాడిరైతు భూమా ప్రతాపరెడ్డి తెలిపిన వివరాల మేరకు రాత్రి 10 సమయంలో పశువులకు మేత వేసి ఇంటికి వెళ్లామని ఇంటికి కలానికి చాల దూరం ఉందని తెల్లవారుజామున చుట్టు పక్కల వారు చూసి నాకు తెలియజేయడంతో నేను పశువుల పాకదగ్గరకు వచ్చేసరి చనిపోయి ఉన్నాయని సంవత్సరాల తరబడి పశువులను నమ్ముకొని జీవిస్తున్నామన్నారు. కళ్లేదుటే పాడిగేదెలు అగ్నికి సజీవదహనం కావడంతో రూ.8 లక్షలు నష్టవాటిల్లినట్లు ఆవేదన చెందారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కన్నీటి పర్యంతం అయ్యారు. ఫైర్ స్టేషన్ సిబ్బందికి ఫోన్ చేసినప్పటికి ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి రాలేదని వారు తెలిపారు. విషయం తెలుసుకున్న తహాశీల్దార్ సంఘటన స్థలానికి చేరుకొని చనిపోయిన బర్రెలను పరిశీలించి నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. ఈమె వెంట ఆర్ఐ సుప్రియ, తలార్లు ఉన్నారన్నారు.

**బాధితులను పరామర్శించిన శిల్పా:** స్థానిక వైసీపీ నాయకులు జరిగిన సంఘటన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి దృష్టికి తీసుకురాగ వెంటనే స్పందించి శిల్పా భువనేశ్వర్‌రెడ్డిని సంఘటన స్థలానికి వెళ్లి బాధితున్ని పరామర్శించమని తెలిపారన్నారు. బాధితునికి పశుల వైద్యానికి శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, రూ.10 వేలు, ఎంపీపీ దేరెడ్డి సంజీవరెడ్డి రూ.5 వేలు, మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి రూ.5 వేలు అందజేశారు. ఈసందర్భంగా భువనేశ్వంరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే జరిగిన సంఘటన గురించి సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబం భూమా ప్రతాపరెడ్డి కుటుంబానికి నష్టపరిహారం కోసం కృషిచేస్తామని తెలిపారు. ఈయన వెంట మండల జేసిఎస్ కన్వీనర్ ముడిమేల పుల్లారెడ్డి, లింగాపురం వైసీపీ నాయకులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఇంటర్ పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు డీబార్

**- 855 విద్యార్థులు గైర్హాజరు**

**నంద్యాల విద్య, మార్చి 24, ప్రభాతవార్తః**

ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు రెండవ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించారు. 3 బ్లాంక్ ఓఎంఆర్ షీట్లను ఉపయోగించారు. ఇద్దరు విద్యార్థులు డీబార్ అయినట్లు, 855 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు. జిల్లాలోని 123 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు జనరల్, ఒకేషనల్ విద్యార్థులు 29,628 మంది ధరఖాస్తు చేసుకోగా 28,773 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ప్రతిరోజు సుమారుగా 98 పరీక్షా కేంద్రాలను అందరు అధికారులు అకస్మిక తనిఖీలు చేపట్టి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సనాహాలు చేస్తున్నారు. నంద్యాల జిల్లాలోని ఆత్మకూరు థెరిసా జూనియర్ కళాశాలలో ఒకరు, చాగలమర్రి ఎస్వీఎం విఎస్ఆర్ జూనియర్ కళాశాల్లో ఒక విద్యార్థి మాస్‌కాపియింగ్‌కు పాల్పడగా డీబార్ చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలను ఆర్ఐఓ 4, డివిఇఓలు 11, హెచ్‌పి 6, డిఇసి 5, ఫ్లయింగ్‌స్క్వాడ్ 32, సిట్టింగ్‌స్క్వాడ్ 12, కస్టోడియన్ అధికారులు 29 పరీక్షా కేంద్రాలను తనిఖీలు నిర్వహించారు.

## రోజా దర్గా అభివృద్ధికి.. సహకారం అందిస్తాం

**కర్నూలు న్యూసిటి, మార్చి 24, ప్రభాతవార్తః**

రోజా దర్గా అభివృద్ధికి ఎలాంటి సహకారం కావాలన్నా తమ టిజీ సంస్థల నుండి అందించేందుకు సిద్దంగా ఉన్నామని కర్నూలు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ టిజీ భరత్ అన్నారు. నగరంలో 48 వార్డులో ఉన్న రోజా దర్గా ఉరుసు కార్యక్రమంలో టిజి భరత్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం టీజి భరత్ మాట్లాడుతూ రోజా దర్గా ఎంతో ప్రత్యేకత కలిగిందన్నారు. మా టిజివి గ్రూప్ తరుపున ఇప్పటికి ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. ఇది ఎంతో మందికి ఉపయోగపడు తుందన్నారు. రోజా దర్గాకు కుల, మతాలకు అతీతంగా అందరు వస్తారన్నారు. రోజా దర్గాలో అభివృద్ధి కోసం ఎలాంటి సహకారం కావాలన్నా తాము చేసేందుకు ముందు ఉంటామని భరత్ చెప్పారు. రోజా దర్గా ఉరుసు రంజాన్ నెల ప్రారంభం ఒకేరోజు రావడం ఎంతో మంచిదన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు మన్సూర్ అలీఖాన్, రామాంజనేయులు, విక్రమ్ సింగ్, రమీజ్, తదితరులు పాల్గొన్నారు.



# అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్ట్..

**తరువాయి..** కర్ణాటక రాష్ట్రం భద్రావతి తాలూకా దొడ్డేరి గ్రామానికి చెందిన యోగేష్, కెంచెప్పలు వరుసకు అన్నదమ్ములు అవుతారు. కెంచెప్ప చెల్లెలిని తమ స్వగ్రామస్తుడైన రవికి ఇచ్చి పెళ్లి చేశారు. దీంతో యోగేష్, కెంచెప్ప, రవి ముగ్గురు కలిసి కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, గోవా, ఆంధ్రప్రదేశ్‌లతో పాటు పలు రాష్ట్రాల్లో తాము ప్రభుత్వ ఉద్యోగులమంటూ ఫేక్ ఐడీ కార్డులను చూపించి వారిని మభ్యపెట్టి దొంగతనాలు చేయడం, తాళాలు వేసి ఇంట్లో దూరి తాళాలు పగలగొట్టి దొంగతనం చేయడం, మోసాలు చేయడం, వీరి వృత్తిగా పని ఎంచుకున్నారు. ఈ ముగ్గురు కలిసి షిఫ్ట్ కారులో గత సంవత్సరం జూలై 15వ తేదీన పట్టణంలోని అరుంజ్యోతినగర్‌లో సంధ్యారాణి యజమాని ఇంటికి వెళ్లి తాము మున్సిపల్ కార్యాలయం నుంచి వచ్చామని, ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ ప్రోగ్రాంలో భాగంగా ఇంటింటికి తిరిగి డ్రెయినేజీ పైపులను చెక్ చేస్తున్నామని, వేరే పేరు చెప్పి ఐడీ కార్డులను చూపించి యోగేష్, కెంచెప్పలు సంధ్యారాణితో మాటలు కలిపారు. మీ ఇంటి డ్రెయినేజీని చూపించాలని ఆమెకు తెలపడంతో వెంటనే ఇంటి వెనక ఉన్న డ్రెయినేజీ వద్దకు యోగేష్, కెంచెప్పలను తీసుకెళ్లిందని, వారు పైపులు పరిశీలించేటప్పుడు వారి ప్లాన్‌లో భాగంగా రవి అనే దొంగ ఇంట్లో దూరి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలను దొంగలించి బయటకు వచ్చి నిలబడ్డాని చెప్పారు. యోగేష్, కెంచెప్పలు ఆమెతో మాట్లాడి పైపులు చెడిపోయాయి, తమ సిబ్బందితో కొత్త పైపులు వేయిస్తామని చెప్పి అక్కడి నుంచి ముగ్గురు వెళ్లిపోయారు. దీంతో వెంటనే ఆమె ఇంట్లో చూసుకోగా, బీరువాను తెరిచి ఉండడంతో దొంగలించారని తెలుసుకుని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని తెలిపారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్ణాటక రాష్ట్రంలోని శివమొగ్గంలో ఎంట క్రిమినల్స్ గురించి విచారించగా, యోగేష్, కెంచెప్పలను అరెస్టు చేసి హవేరీ జిల్లా జైలుకు పంపారని తెలుసుకున్నారన్నారు. ఇక్కడి సీసీ ఫుటేజీ, ఫోటోలను శివమొగ్గ పోలీసులకు చూపించడంతో వారే దొంగలని నిర్ధారణ చేసుకున్నారని తెలిపారు. వారి వద్ద నుంచి ఆ ఇంట్లో దొంగలించిన 90 గ్రాముల బంగారం ఆభరణాలను రికవరీ చేసినట్లు డీయస్‌పీ తెలిపారు. అలాగే వీరు చేసిన మొత్తం ఎనిమిది దొంగతనాల్లో 500 గ్రాముల బంగారం, 475 గ్రాముల వెండి ఆభరణాల విలువ రూ.30 లక్షలు దాకా ఉంటుందని, ఒక షిఫ్ట్ కారు సీజ్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు చెప్పారు. మొత్తం ప్రాపర్టీ విలువ రూ.36 లక్షలు దాకా ఉంటుందన్నారు. ఈ కేసులో ప్రత్యేక బృందంగా ఏర్పడి నేరస్తులను పట్టుకొని ఆభరణాలను రికవరీ చేసిన సీఐ శ్రీరామ్, ఎస్ఐ జయకృష్ణ, కానిస్టేబుళ్లు నరేంద్ర, క్రిష్ణయ్యనాయుడు, చిన్నవెంకటేశ్వర్లను డీయస్పీ అభినందించారు. వీరికి జిల్లా ఎస్పీ సిద్ధార్థకౌశల్ రివార్డులు ప్రకటిస్తారని చెప్పారు.

## క్షయవ్యాధిని పూర్తిస్థాయిలో నిర్మూలిద్దాం
**– ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ**

**ఆదోనిటౌన్, మార్చి24, ప్రభాతవార్త ;** క్షయవ్యాధిని పూర్తిస్థాయిలో నిర్మూలిద్దామని ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ ఆదోని సభ్యులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కోట్ల విజయభాస్కర్‌రెడ్డి సర్కిల్ వద్ద క్షయవ్యాధి గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ, చికిత్స గురించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయవ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి చికిత్స గురించి తెలియజేశారు. ఎక్కువ రోజులు జ్వరం, దగ్గు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం ఇలాంటి లక్షణాలు ఉంటే క్షయవ్యాధి ఉండొచ్చని, వెంటనే దగ్గరలోని డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. మందులు సరిగా వాడకపోతే మళ్లీ డ్రగ్ రెసిస్టెన్స్ క్షయవ్యాధి ఎక్కువ అవుతుందని, సాధారణ మందులు పనిచేయవన్నారు. మంచి సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అందించే మందులు, ఆహార పదార్థాలు రోగులు సక్రమంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షురాలు డా.ఉషారావు, సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ గోపీనాథ్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ డా.కృష్ణమూర్తి, న్యూరోఫిజీషియనన డాక్టర్ రోహిత్, లయన్స్ క్లబ్ తరపున రీజియన్ చైర్మన్ ప్రసాద్‌రావు, అధ్యక్షులు ధర్మారెడ్డి, ఈసీ మెంబర్లు వనపరాజు, ఓంప్రకాష్, గోవిందరావు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరిత్యానేరం..!

**కోవెలకుంట్ల,మార్చి 24,ప్రభాతవార్త :**
గ్రామీణ ప్రాంతాల్లో ఆడపిల్లలు తల్లిదండ్రులకు మరీ బారంగా మారడంతో వారిని ఎవరికో ఒకరికి కట్టబెట్టి బరువు దించుకుందామనే రీతిలో నేటికీ తల్లిదండ్రులు ఉన్నారు. అందుకు నిదర్శంగా ముక్కు పచ్చలారని అభం శుభం తెలియని బాలికకు అయన వయస్సు 34 బాలిక వయస్సు 13 అయిన బాలికకు పెళ్లి చేసి బలిపశువును చేసిన వైనం కోవెలకుంట్ల శుక్రవారము చోటు చేసుకుంది. కోవెలకుంట్ల పట్టణంలోని యాదవ సామాజిక వర్గానికి చెందిన ఒక మహిళ భర్త మృతి చెందడముతో తన కుమారైతో జీవనము సాగిస్తుంది. అయితే మగ తోడు లేక పోవడముతో ఏమి చెయ్యాలో తెలియని అయోమయ స్థితిలో తన కుమార్తె ఎవరో ఒకరి చేతి పెట్టాలని తలించి ఒ వ్యక్తి చెప్పుడు మాటలు నమ్మి నాల్గు పదుల వయస్సు ఉన్న వ్యక్తికి వివాహము జరిపించింది. అయితే విషయం అనోటా ఈనోటా పడి ఐసిడియస్ శాఖకు తెలియడముతో వారు బాలికను పోలీసులకు అప్పగించారు.దీనితో పోలీసులు ఆరా తీయగా 40సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తి హైదరాబాదులో సాయిబాబా అనే డ్రైవరుగా పని చేస్తున్నాడని ఆరవ తరగతి చదువుతున్న బాలికకు ఇచ్చి వివాహము అహోబిలం స్వామి సన్నిధిలో వివాహము జరిపించారు.చేసేది లేక తల్లి మాటను కాదనే లేక ఆ 13సంవత్సరాల బాలిక మెడలు వంచి తాళ్లి కట్టించుకుంది.విషం తెలుసుకున్న ఐసిడియస్ సిబ్బంది బాలికను తీసుకుని పోలీసులకు అప్పగించగా యస్ఐ మౌళాలి కేసు నమోదు చేసుకుని బాలికను ఐసిడియస్ సిబ్బందికే అప్పగించారు.

## ముస్లింలు ఉపవాస దీక్షలు ప్రారంభం

**తరువాయి..** రంజాన్ మాసంలో ఉపవాసం ఉండే వారంతా పగటిపూట ఏమీ తినకుండా, తాగకుండా సాయంత్రం నమాజ్ చేసి ఖర్జూర పండు తిని ఉపవాసాన్ని విరమిస్తారు. సాయంత్రం సూర్యుడు అస్తమించిన సమయాన్ని మగ్రిబ్ అంటారు. దీన్ని ఇఫ్తార్ అంటారు. ఈ సమయంలో ఉపవాసాన్ని విరమించి ఆహారం తీసుకుంటారు. అంటే సెహ్రీకి ముందు ఇఫ్తార్ తర్వాత ఏదైనా తినొచ్చు..తాగొచ్చు.
ఈసారి రంజాన్ మాసం ఉపవాస దీక్షలు 30 రోజుల పాటు వచ్చాయి. చివరి ఉపవాసం ఏప్రిల్ 21వ తేదీన విరమించాలి. ఈ లెక్కన ఏప్రిల్ 22వ తేదీన ఈద్(పండుగ) జరుపుకోనున్నారు. ఉపవాసం ఉండే వారు ప్రతిరోజూ కచ్చితంగా ఐదుసార్లు ప్రార్థన చేయాలి. పవిత్ర రంజాన్ మాసంలో జకాత్ అంటే దానం చేయడం అని అర్థం. జకాత్‌లో భాగంగా తమ ఏడాది సంపాదనలో కనీసం రెండున్నర శాతం నిరుపేదలకు దానం చేయాలి. ఇలా చేయడం వల్ల శుభఫలితాలొస్తాయని నమ్ముతారు. ఈ మాసంలో చెడు ఆలోచనలకు దూరంగా ఉండి అల్లాహ్‌పై విశ్వాసం ఉంచి, స్వచ్ఛమైన మనసుతో ఉపవాస దీక్షను కొనసాగించాలి.

**ఎలాంటి ఆహారాలు తినాలి....**

నెమ్మదిగా జీర్ణమయ్యే పదార్థాలు సహూర్‌కు కీలకం. నెమ్మదిగా జీర్ణమయ్యే మంచి కొవ్వులను చేర్చడానికి పనికి వచ్చే ఆహారం తీసుకోవడం అవసరం. నెమ్మదిగా జీర్ణమయ్యే ఆహారం పనీర్‌లో మంచి కొవ్వులు, కాసిన్ అనే ప్రోటీన్ పుష్కలంగా ఉంటాయి. ఇది నెమ్మదిగా జీర్ణమయ్యే ప్రోటీన్. సహూర్ ఆహారంలో కాంప్లెక్స్ పిండి పదార్థాలు, ఫైబర్, ప్రోటీన్లు, కొవ్వులు ఉంటాయి. మాంసం, పనీర్, బీన్స్, గుడ్లు, గింజలు, అవిసె గింజలు, నెయ్యి, పనీర్ ఐస్క్రీమ్ తీసుకోవచ్చు. అన్నంతోపాటు, బహుళ ధాన్యాల రోటీ, సత్తు రోటీ వంటి వాటిని కూరగాయలతో కలిపి తీసుకోవాలి. ఈ పోషకాల మిశ్రమం ఆకలి కాకుండా కాపాడుతుంది. అన్నంతోపాటు, కూరగాయలు, నెయ్యి, తెల్ల అన్నం తీసుకోవచ్చు. అన్నంతో ఈ కూరగాయలు కలయిక జీర్ణక్రియ ప్రక్రియను నెమ్మదించేలా చేస్తుంది. రక్తంలో చక్కెర పెరుగుదలను అరికడుతుంది.

**ఇఫ్తార్ సమయంలో ఏ ఆహారాలు తినడం మంచిది?**

ఇఫ్తార్‌లో ఖర్జూరాలు, పండ్లు ఉపవాసాన్ని విరమించుకోవడానికి చక్కగా సహకరిస్తాయి. నీటిలో బాగా నానబెట్టిన ఎండు ఖర్జూరాలు, పుచ్చకాయలు తినడం వల్ల శరీరం డీ హైడ్రేషన్ కు గురి కాకుండా కాపాడుతుంది. అవి త్వరగా జీర్ణమయ్యే ఆహారాలు ఇఫ్తార్ లో తీసుకోవాలి. ఉపవాసాన్ని విరమించుకోవడానికి ప్రాసెస్ చేసిన జంక్ ఫుడ్‌లను ఎట్టి పరిస్థితుల్లో తీసుకోరాదు. ఇఫ్తార్ లో శరీరానికి తక్షణ హైడ్రేషన్ అవసరం.

## అంగన్‌వాడీ కేంద్రాలు తనిఖీ

**జూపాడుబంగ్లా,మార్చి 24 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలను అడిషనల్ సిడిపిఒ మంగపల్లి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లోని రికార్డులను నిశితంగా పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారుల ఎత్తు బరువులను తూకం వేయించి వాటికి సంబంధించిన వివరాలను రికార్డులో నమోదు చేయించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటిస్తూ సిబ్బంది పూర్తిస్థాయిలో సేవలు అందించాలన్నారు.

## నాలుగు సెల్‌పోన్ల చోరీ

**ప్యాపిలి మార్చి24(ప్రభాతవార్త):** పట్టణంలోని హుసేనాపురం కాలనీలో శుక్రవారం నాలుగు సెల్‌ఫోన్లు చోరీకి గురైనట్లు బాధితులు స్థానిక పోలీసుస్టేషన్‌లో పిర్యాదు చేశారు. కాలనీలో ఇంటి ముందర నిద్రిస్తున్న ముగ్గురు వ్యక్తులకు చెందిన సెల్‌ఫోన్లను దొంగతనం చేశారు. అదే విధంగా ఒక ఇంటిలోకి వెళ్లి సెల్‌ఫోన్ తీసుకుని వెళ్లినట్లు బాధితులు స్థానిక పోలీసుస్టేషన్‌లో పిర్యాదు చేశారు. చోరీకి గురైన సెల్‌ఫోన్ల విలువ యాభై వేల రూపాయల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. బాధితులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాకేష్ తెలిపారు.

## టిబి వ్యాధి నిర్మూలిద్దాం

**ప్యాపిలి మార్చి24(ప్రభాతవార్త):** టిబి వ్యాధిని పూర్తిగా నిర్మూలిద్దామని కెడిసిసి డైరెక్టరు సీమ సుధాకర్‌రెడ్డి, గార్లదిన్నె సర్పంచ్ సీమ మనోహరమ్మలు అన్నారు. మండల పరిధిలోని గార్లదిన్నె పంచాయితీ పరిధిలో శుక్రవారం టిబి జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిబి లక్షణాలు కనిపించిన వెంటనే నిర్ధారణ పరీక్షలు చేయించుకుని చికిత్సలను పొందితే టిబిని పూర్తిగా నయం చేయవచ్చని పేర్కొన్నారు. టిబి లక్షణాలు, చికిత్స, పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి బాధితుల దత్తతకు ముందుకు రండి

**జూపాడుబంగ్లా,మార్చి 24 ప్రభాతవార్త :** ప్రధాన మంత్రి టిబీ ముక్తభారత్ అభియాన్‌లో భాగంగా మండలంలోని క్షయ రోగులకు పౌష్టికాహారం అందించాడానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని వైద్యాధికారులు డాక్టర్ గంగాధర్, సభా, మౌనిక, యశ్వనిలు కోరారు. ప్రపంచ క్షయవ్యాది నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల విద్యార్థులు శుక్రవారం ర్యాలీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు సహకరిస్తే రోగులకు మెరుగైన వైద్యంతోపాటు ,వారు త్వరగా కోలుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. రోగుల ఇళ్ల వద్దకు వెళ్లి పరామర్శించి, వైద్య సలహాలు అందజేస్తామన్నారు. 2025 సంవత్సరం కల్లా భారతదేశం నుండి సమూలంగా క్షయవ్యాది పట్ల అవగాహన కలిగి ఉండాలని, క్షయవ్యాధిని నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యంపై ద ృష్టి సారించిన సందర్బంగా ప్రతి ఒక్కరు వ్యాది పట్ల అవగాహన కల్గివుండాలన్నారు. క్షయవ్యాది లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గిపోవడం లాంటి లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించి వారికి గళ్ల పరీక్ష ,ఎక్స్‌రే, సిబినాట్ మొదలగు వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపిన తరువాత వ్యాధి నిర్ధాణ జరిగినట్లైతే వెంటనే ఉచితంగా చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. పూర్తి ఉచితంగా అందజేసే చికిత్సతో ఖచ్చితంగా వ్యాధిని తగ్గించడానికి అవసరమైన మందులు ఇవ్వడంతోపాటు బరువును బట్టి మందులు ఇస్తారన్నారు. రెగ్యూలర్‌గా పర్యవేక్షణ ఉంటుందన్నారు. దీంతో పాటు ఫోషకాహారం నిమిత్తం వ్యాధిగ్రస్థులకు ప్రతినెల బ్యాంక్ అకౌంట్లో రూ.500లు నెలనెలా ఇవ్వడం జరుగుతుందని, అలాంటి అవకాశం ప్రయివేట్ ఆస్పత్రిల్లో ఉండదన్నారు. రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలలోని క్షయ వ్యాధి గ్రస్థులకు వైద్యసిబ్బంది స్వచ్ఛంధ ముందుకు వచ్చి రోగులకు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ వహాబ్, పిహెచ్ఎన్ బ్రహ్మారాంభ, హెల్త్‌సూపరైజరుల రాముడు, విజయలక్ష్మమ్మ, ఎంపిహెచ్‌ఈఓలు గుట్టలయ్య, సుబ్రమణ్యం, ఆరోగ్యకార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుంకాల వసూళ్లకు వేలంపాటలు

**ప్యాపిలి మార్చి24(ప్రభాతవార్త):** ప్యాపిలి పంచాయితీ పరిధిలో దినసరిమార్కెట్, వారపు సంత, బస్టాండ్ పీజులు, మాంసపు మార్కెట్‌లో సుంకాల వసూళ్ల కోసం శనివారం పంచాయితీ కార్యాలయంలో ఈవోఆర్డీ బాలక్రిష్ణుడు ఆధ్వర్యంలో వేలంపాటలను నిర్వహిస్తున్నట్లు పంచాయితీ ఈవో తెలిపారు. వేలంపాటలలో పాల్గొనే వారు రూ6,50,000లను డిపాజిట్‌ను డిడి లేదా నగదును చెల్లించాలని, 2023-24 సంవత్సరానికి గాను వేలంపాటలను నిర్వహిస్తున్నామని పూర్తి వివరాల కోసం పంచాయితీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## క్షయ ఓడిపోతుంది దేశం గెలుస్తుంది

**ఆత్మకూరు మార్చి 24, ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణం ఆత్మకూరు టిబి యూనిట్ టిబి సూపర్‌వైజర్‌లు రవికుమార్,మస్తానయ్య అధ్యక్షతన ప్రపంచ క్షయవ్యాది దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మలేరియ కార్యలయం ఆవర్ణలో క్షయవ్యాదికి కారణమైనమీకోబ్యాక్టిరియంట్యూబర్‌క్లోసిస్‌బాసిలైని కనుగొన్నరోబెర్ట్‌కాక్ శాస్రవేత్త చిత్రపటానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు.అనంతరం క్షయరహిత సమాజం మనఅందరి బాద్యత,చేయిచేయికలుపుదాం,క్షయవ్యాదిని నిర్మూలిదాం.క్షయవ్యాది ఓడిపోతుంది దేశంగెలుస్తుంది అని నినాదాలు చేస్తు మండల పరిషత్ కార్యలయంనుండి గౌడ్ సెంటర్ వరకు ర్యాలినిర్వహించారు.ఈ ర్యాలీలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ ఆసియామారప్,వైద్యాదికారులు పవన్‌కుమార్,గోపాల్, సిహెచ్ ఓమోహన్,సూపర్ వైజర్ల్ రమణమ్మ, మాలిక్‌భాష,సౌజన్య వైద్యసిబ్బంది నినాదాలు చేస్తు ర్యాలి నిర్వహించారు.ఈ సందర్బంగా ముగ్గురు క్షయవ్యాదిగ్రస్తులకు మున్సిపల్ చైర్ పర్సన్ ఆసియామారప్ 6 నెలల పాటుపౌష్టికాహారం కీట్సు ఇస్తానని తెలిపారు.ఈ సందర్బంగా ,వైద్యాదికారులు పవన్‌కుమార్,గోపాల్, మాట్లాడుతు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ ఆసియామారప్ ర్యాలీలో పాల్గోనడం ఎంతో ఆనందకరం అన్నారు.క్షయరహిత సమాజాన్ని నిర్ములించెందుకు కృషి చేస్తామని వైద్యసిబంది ప్రతిజ్ఞా చేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓలు, వైద్యసిబంది,మెరిబ సంస్థసిబంది తదితరులు పాల్గోన్నారు.

## చంద్రమౌళీశ్వరరెడ్డి మృతి బాధాకరం
**– మాజీ ఎమ్మెల్యే,మాజీ సర్పంచ్**

**బనగానపల్లెరూరల్, మార్చి24,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ఇల్లూరు కొత్తపేట గ్రామ మాజీ సర్పంచ్ ఇనగనూరు రామిరెడ్డి మేనల్లుడు చంద్రమౌళీశ్వరరెడ్డి(42) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడం చాలా బాధాకరమని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి,బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిలు అన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి,మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిలు శుక్రవారం మధ్యాహ్నం కొత్తపేట గ్రామానికి చేరుకుని చంద్రమౌళీశ్వరరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే చంద్రమౌళీశ్వరరెడ్డి విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందడం తాము జీర్ణించుకోలేకపోతున్నామని వారన్నారు.అదే విధంగా భవిష్యత్‌లో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వారు భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు నుశి విష్ణువర్ధన్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వరిలో పొలంబడి కార్యక్రమం

**అవుకు,మార్చి24,ప్రభాతవార్త:** అవుకు మండల వ్యవసాయాధికారి ఈ.ప్రసాదరావు ఆధ్వర్యంలో శుక్రవారం వరిపంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటలో తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడులు పొందేందుకు రైతులు చేపట్టాల్సిన వ్యవసాయ పద్ధతుల పై అవగాహన కల్పించడం జరిగింది.వరిలో పురుగుల నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అందుకుగాను పురుగు ఉధృతి గమనించుటకు ఎకరాకు ఆరు లింగాకర్షక బుట్టలను అలాగే దీపపు పురుగులను అరికట్టడానికి పొలంలో జిగురు అట్టలను ఏర్పాటు చేయాలని తెలియజేశారు.వరి పంటలో పిలకల సంఖ్య పెరగడానికి పొలంలోని నీటిని తీసివేసి 24గంటల తరువాత మళ్లీ నీరు పెట్టాలని తెలియజేశారు.వరిలో అగ్గి తెగులు నివారణకు జీవ సంబంధిత కీటకనాశిని అయిన సూడోమోనస్ అనే మందును ఎకరాకు ఒక కిలో పిచికారి చేయాలని తెలియజేశారు వ్యవసాయ సహాయకులు ఉమాదేవి,సింధియా,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు అదనపు ప్రోత్సాహకాల పంపిణీ

**అవుకు,మార్చి24,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని కునుకుంట్ల గ్రామంలో పాడి పశువుల రైతులకు విజయ పాలడైరీ ఆధ్వర్యంలో ప్రతి లీటర్‌కు రూ.2లు అదనంగా నగదు పంపిణీ చేశారు.ఈ నగదు పంపిణీ గ్రామ పెద్దలు అయిన తేదేపా నాయకులు గూడాల మురళీధర్‌రెడ్డి,గూడాల ప్రతాప్‌రెడ్డిల చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు విజయడైరీ మేనేజర్ నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గూడాల సోదరులు మాట్లాడుతూ పాడి రైతులను ప్రోత్సహించేందుకు విజయడైరీ నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పాడి రైతులకు అండగా ఉన్నారన్నారు.అదే విధంగా మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ రాబోయే కాలంలో పాడి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటూ విజయడైరీని మరింత అభివృద్ధి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గూడాల రామకృష్ణారెడ్డి,పాలసేకరణ అధికారి తెలుగు శ్రీనివాసులు,రైతులు,మహిళలు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలిస్తున్న ఏపీ రైతుసంఘం నాయకులు

**మిడుతూరు, మార్చి24, ప్రభాతవార్త ;** మిడుతూరు మండలంలో ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జలకనూరు, తలముడిపి, చింతలపల్లి, కాజీపేట, దేవనూరు తదితర గ్రామాల్లో ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్ దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈనెల 16వ తేదీన వడగండ్ల వర్షానికి మిర్చి, మొక్కజొన్న, అరటి, బొప్పాయి తదితర పంటలు పూర్తిగా రాలిపోయి నేలమట్టమయ్యాయన్నారు. వాటిని పరిశీలించడానికి ఏపీ రైతుసంఘం నంద్యాల జిల్లా కమిటీ నందికొట్కూరు తాలూకా కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మిరప పంటను రబీ సీజన్‌లో నాటి ఖరీఫ్‌లో పంట వస్తుందని రైతులు అనేక ఆశలతో లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో వడగండ్ల వర్షంతో నష్టపోయారన్నారు. మిరప పంటకు ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి ఖర్చు వస్తే పంట 20 నుంచి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందన్నారు. ఆదాయం రూ.4 లక్షలు వస్తుందని, అలాంటిది నేడు మొత్తం నేలరాలిపోయి 30 శాతం కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం తక్షనమే మిరప పంటకు ఎకరాకు రూ.లక్ష నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, ఏపీ రైతుసంఘం జిల్లా నాయకుడు వి.రామకృష్ణ, మద్దిలేటి, రమణయ్య, శ్రీనివాసులు, శేఖర్, కురువ రామకృష్ణ, వెంకటరమణ, మౌలాలి, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్కార్పియో-ఆటో ఢీ....
**– ఐదు మందికి గాయాలు**

**గడివేముల, మార్చి24, ప్రభాతవార్త ;** మండలంలోని గ్రంధివేముల గ్రామ సమీపాన శుక్రవారంనాడు స్కార్పియో-ట్రాలీ ఆటోను ఢీకొన్న ప్రమాదంలో ఐదు మందికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108కు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రులను రెండు అంబులెన్స్‌లలో చికిత్స నిమిత్తం నంద్యాల ఆస్పత్రికి తరలించారు.

## ప్రజలకు సమస్యలు ఎప్పడికప్పుడు పరిష్కరించాలి

**గోనెగండ్ల మార్చి 24 ప్రభాతవార్త :** సచివాలయ ఉద్యోగులు ప్రజా సమస్యలను ఎప్పడికప్పుడు పరిష్కరించాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని బైలుప్పల గ్రామంలోని సచివాలయంను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రికార్డులను తనిఖీ చేశారు.సంతృప్తి వ్యక్తం చేశారు.రోజుకు ఎన్ని సమస్యలు వస్తున్నాయి అందలో ఎన్ని సమస్యలను పరిష్కరిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.

## కోళ్ల ఫారం ఏర్పాటును ఆపాలంటూ రోడ్డుపైకి వచ్చిన కాలనీవాసులు

**కౌతాళం, మార్చి24, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలోని భారత్ పెట్రోలియం బంకు పక్కన ఖాళీ స్థలంలో కోళ్లపారం ఏర్పాటును కాలనీవాసులు నిరాకరించారు. స్థానిక కాలనీవాసులు మాట్లాడుతూ కోళ్ల ఫారం ఊరి బయట ఉంచాలని, జనవాసుల మధ్య ఉండకూదన్నారు. తహసీల్దార్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయాల్లో అధికారులకు వినతి పత్రం అందజేశారు. అధికారులు స్పందించకపోవడంతో కాలనీవాసులు రోడ్డుపై బైఠాయించారు. గంటకుపైగా రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి కాలనీవాసులకు నచ్చజెప్పి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూశారు.

## శిక్షణతో స్వచ్ఛభారత్‌లోని మెలుకువలు తెలుస్తాయి



**కోవెలకుంట్ల, మార్చి 24,ప్రభాతవార్త :** శిక్షణతోనే స్వచ్ఛబారత్‌లోని మెలుకువలు తెలుస్తాయని మేజరు గ్రామ సర్పంచు మెట్ల సరళ అన్నారు.శుక్రవారము డోన్ డివిజన్‌లోని స్వచ్ఛ బారత్ అంబాజిటర్ల శిక్షణా కార్యక్రమము కోవెలకుంట్ల చెత్త కేంద్రములో ప్రారంబించారు. దీనిని మేజరు పంచాయితీ సర్పంచు మెట్ల సరళ లాంచనంగా ప్రారంబించారుజ ఈసందర్బముగా మహాత్మాగాందిజీ చిత్రపటానికి సర్పంచు పూలమాల వేసి నివాల్లు అర్పించారు. ఈసందర్బముగా అమె మాట్లాడుతూ నూతనంగా ఇక సంస్థ గాని ఒకి ద్యూటిగాని చేయు సమయంలో శిక్షణ అవసరమని చెప్పారు. అ శిక్షణతో పనికి సంబందించిన మెలుకువలు తెలుస్తాయని చెప్పారు.అందుకే స్వచ్ఛబారత్‌లో మెలకువలు నేర్పడానికి ఈ శిక్షణా కార్యక్రము ఏర్పాట్లు చేశారని చెప్పారు. ఇందులో నిర్వాహకులు చెప్పు వాటిని అంబాజిటర్లు నేర్చుకుని గ్రామాల పరిశ్రబత కోరకు పాటు పడాలని చెప్పారు. అలాగే పొడి చెత్త, తడి చెత్త సేకరించి వాటి ద్వారా చెత్త కేంద్రములో తయారు చేసే సేంద్రాయ ఎరువులను తయారు చేసి పంచాయితీ అర్థిక పుష్టికి దోహద పడాలని అమె కోరారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచు జిసిఅర్ సూర్యనారాయణరెడ్డి, ఈఓ బాలాంజనేయులు పాల్గొన్నారు.

## బైలుప్పలలో బీవీ ప్రత్యేక పూజలు

**గోనెగండ్ల మార్చి 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బైలుప్పలలో ఉగాది ఉత్సవాలలో బాగంగా చెన్నకేశవస్వామి జాతర నిర్వహించారు.ఈ జాతరను ఐదు రోజుల పాటు ఘనంగా గ్రామ ప్రజలు జరుపుకుంటారు.ఈ సందర్భంగా శుక్రవారం రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి చెన్నకేశవస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజులు నిర్వహించారు.అంగరంగవైభవంగా ప్రభోత్సవంను జరుపుకున్నారు.100అడుగుల ప్రభను ప్రత్యేకంగా అలంకరించి అంజినేయస్వామి దేవాలయం నుంచి ఈశ్వరదేవాలయం వరకు ప్రభోత్సవం చేపట్టారు.వంద అడుగుల ప్రబోత్సం నిర్వహించడంతో ప్రభోత్సవంను తిలకించేందుకు చుట్ట పక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి,మార్చి24,ప్రభాతవార్త :** క్రిష్ణా ఎన్టీఆర్ జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలోని పుణ్యక్షేత్రమం మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని శుక్రవారం పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి కుటుంబసభ్యులతో కలిసి దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు ప్రధాన అర్చకులతో స్వామి వారికి ఎమ్మెల్యేతో పూజలు చేయించారు.అనంతరం ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే శ్రీదేవిని సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో బూర్గల సర్పంచ్ భువనేశ్వరి,వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాల ఆకస్మిక తనిఖీ

**హొళగుంద,మార్చి 24,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హొళగుందలోని కెజిబివి పాఠశాలను అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ (సమగ్ర శిక్ష) డాక్టర్ కె వేణుగోపాల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెజిబివి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీలు 100శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. వందశాతం ఉత్తీర్ణత సాధించుటకు చర్యలు,జాగ్రత్తలు, మెళకువలు ఉపాధ్యాయులు,విద్యార్థులకు తెలియజేశారు. అలాగే మనబడి నాడు-నేడు పనులను పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం విద్యాప్రమాణాలు మెరుగు పరిచేలా పాఠశాల సంబంధిత అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్‌లో ఉంచుకోవాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు లెసెన్ ప్లాన్,డైరీలు మరియు పరీక్ష ఫలితాలు,మార్కులను ఆన్‌లైన్‌లో చేర్పించాలన్నారు. తరగతి రిజిస్టర్ నందు పొందుపరచాలని,ప్రతి తరగతి గదిని శుభ్రంగా ఉంచి,పాఠశాల ప్రాంగణంలో చెట్లను నాటాలన్నారు. ఉపాధ్యాయులు మంచి సత్సంబంధాలు కలిసి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ మారుతి,జిసిడిఓ.సిఎంఓ మేడంలు,సమగ్ర శిక్ష ఏఈ విష్ణువర్ధన్‌రెడ్డి,సిఆర్‌పిడబ్ల్యు ఎంఐఅండ్‌కో డిటిపి మెసింజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైన విద్యార్థులు

**పత్తికొండ,మార్చి 24,ప్రభాతవార్త :** కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో ఈ నెల 17న జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పత్తికొండ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రేష్మ కౌసర్,పిడి రాజశేఖర్ నాయక్‌లు తెలిపారు. శుక్రవారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్-16బాలికల మరియు బాలుర షాట్‌పుట్ ఆటలో వై గాయత్రి, జయవీరలు ఉత్తమ కనబరిచి మొదటి స్థానాల్లో నిలిచారన్నారు. అండర్-16 300మీటర్స్ మరియు లాంగ్ జంప్ విభాగంలో బి తేజేశ్వర్ తృతీయ స్థానంలో నిలిచాడన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానాల్లో నిలిచిన విద్యార్థులు ఈ నెల 26,27,28తేదీల్లో గుంటూరులో నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు అహ్వానం

**నంద్యాల టెక్కె, మార్చి 24, ప్రభాతవార్తః** ఎస్సీ కార్పొరేషన్ కింద అమృత్ జలధార, యంగ్ ఎంటర్ ప్రీన్యూర్ పథకం కింద రుణాలు పొందేందుకు ధరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహణ సంచాలకులు ఎస్ శ్రీనివాసరావు తెలిపారు. నీటి వసతులు లేని షెడ్యూల్ కులాలకు చెందిన రైతుల భూములకు, నీటి వసతి కల్పించేందుకు అర్థికసాయం అందించేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కనీసం 2.50 ఎకరాల భూమి కలిగి ఉండి రూ.3 లక్షల లోపు ఆదాయం కలిగిన రైతులు అర్హులని, బోరుబావులు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్స్ ఏర్పాటుకు చేయూత అందిస్తామని తెలిపారు. ప్రాజెక్టు ఖరీదులో 50 సబ్సిడి గానీ రూ.50 వేల రాయితీ మించకుండా మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే ఎస్సీ నిరుద్యోగ యువతకు ట్రాక్టర్, ట్రాలీ, కమర్షియల్ వాహనాలు, వేర్‌హౌసెస్ తదితర స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. ప్రాజెక్టు ఖరీదులో 50 శాతం సబ్సిడీ గాని, రూ.60 వేల రాయితీ మించకుండా రాయితీని అందజేస్తామని అసక్తిగల వారు ఈనెల 27లోగ కర్నూలు జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార సంఘం కార్యాలయంలో అందజేయాలని సూచించారు. తెల్లరేషన్‌కార్డు, అధార్‌కార్డు, పాస్‌పోర్టుసైజ్ ఫోటోలు, కుల ధృవీకరణ పత్రాలు, బ్యాంకు ఖాతా పుస్తకాలు ధరఖాస్తుతో పాటు అందజేయాలని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ గెలుపు పట్ల హర్షం
**– టిడిపి నేతల సంబరాలు**

**హొళగుంద,మార్చి 24,ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పంచమూర్తి అనురాధ గెలుపు పట్ల టిడిపి నాయకులు టిడిపి సీనియర్ నాయకులు గోవిందుగౌడ్,మాజీ మండల కన్వినర్ ఈరన్నగౌడ్,సీనియర్ నాయకులు దిడ్డి వెంకటేష్,ఆంజనేయులు,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పంపాపతి,గాదిలింగ, ఈరప్ప,టిఎన్ఎస్ఎఫ్ మల్లి,తెదేపా నాయకులు కాడ సిద్దప్ప,పీరన్న,పవన్‌కుమార్, అంజి,తిక్కస్వామి,ఎర్రిస్వామిలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక పెట్రోల్ బంకు వద్ద తెదేపా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికలు సిఎం జగన్‌కు మంచి గుణపాఠం నేర్పాయన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రానున్న 2024ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయమన్నారు. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని జోస్యం చెప్పారు. టిడిపి నాయకులు సురేష్‌గౌడ్,నాగప్ప,చినిగిసాబ్ పలువురు పాల్గొన్నారు.

## కార్పొరేట్‌స్థాయి ఆసుపత్రులకు ధీటుగా నంద్యాలలో ఆసుపత్రులు

**నంద్యాల హాస్పటల్, మార్చి 24, ప్రభాతవార్తః** పెద్ద పెద్ద పట్టణాల్లో ఉండే కార్పొరేట్‌స్థాయి ఆసుపత్రులకు ధీటుగా నంద్యాల పట్టణంలో ఆసుపత్రులను ఏర్పాటు చేస్తున్నారని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డా.రవికృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ గేట్‌లో ఏర్పాటు చేసిన చర్మవ్యాదుల లేజర్ క్లినిక్‌ను డా.రవికృష్ణ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్మవ్యాధి నిపుణులు డా.కౌశిక్‌కుమార్ అత్యాధునిక లేజర్ పరికరాలతో చర్మవ్యాధుల క్లినిక్‌ను ఏర్పాటుచేయడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. డా.కౌశిక్‌కుమార్ మాట్లాడుతూ లేజర్ చికిత్సతో అవాంఛిత రోమాలు అత్యాధునిక పరికరాల ద్వారా సులభంగా తొలగించే ప్రక్రియతో పాటు చర్మవ్యాధులకు సంబంధించిన అన్నిరకాల వ్యాధులకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో భగవత్‌సేవా సమాజ్ అధ్యక్షులు సూరయ్య, సీనియర్ పాత్రికేయులు జనార్ధన్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ శ్రీకాంత్, వైద్యులు సురేంద్రారెడ్డి, మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పోరాడితే కంప్లైంట్‌లా..
**– గంటల తరబడి నిరీక్షించిన సమాధానం శూన్యం**

**మద్దికెర,మార్చి 24,ప్రభాతవార్త :** మద్దికెర మండల కేంద్రంలోని అసలు శిష్యులైన నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలు పంపిణీ కోసం మండలంలో ప్రధాన పార్టీలైన జనసేన,ఎంఎస్‌సి పార్టీ ఆధ్వర్యంలో నేడు హెచ్‌పి పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్నటువంటి స్థలంలో హద్దులు ఏర్పరుస్తామని గతంలో తహశీల్దార్ చెప్పడంతో నేడు పెద్దఎత్తున లబ్దిపొందని లబ్దిదారులు అక్కడకు చేరుకోవడం జరిగింది. అయితే తహశీల్దార్ మద్యాహ్నం వరకు రాకపోవడంతో లబ్దిదారులు నేరుగా తహశీల్దార్ కార్యాలయం నందు ధర్నా నిర్వహించడం జరిగింది. గంటల తరబడి తహశీల్దార్ బయటకు రాకపోవడంతో లబ్దిదారులు నేరుగా తన చాంబర్‌లోకి వెళ్లి పొంతన లేని సమాధానం చెప్పడంతో ఒక్కసారిగా లబ్దిదారులు భయాందోళనకు గురై తమకు స్థలం రాదేమోననే ఉద్దేశ్యంతో తహశీల్దార్‌ని లోపలికి పోకుండ అడ్డగించడం జరిగింది. అయితే తహశీల్దార్ మీ అందరిపై కేసులు బనాయిస్తానని భయాందోళనలకు గురి చేయడం జరిగింది. అక్కడున్న తెదేపా జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు జోక్యం చేసుకుని లబ్దిదారులను సముదాయించడం జరిగింది. అయితే లబ్దిదారులు మాకు న్యాయం చేయడం ఎవరైతేనే మాకి అని అనడం జరిగింది. తహశీల్దార్ అందరికి న్యాయం చేస్తాం అనడంతో ధర్నా విరమించడం జరిగింది.

**కంప్లీట్‌లపై కంప్లైంట్లు :** మద్యాహ్నం జరిగిన ఈ సంఘటనపై తహశీల్దార్ నాగరాజు తన విధులకు ఆటంకం కలిగించాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. అలాగే తెదేపా ఎమ్మార్పిఎస్ నాయకులు తమను ఒక అధికారి భాద్యతారహితంగా ప్రవర్తించి గంటల తరబడి నిరీక్షించడంతో పాటు మహిళలను అసభ్యకరంగా మాట్లాడడంతో పాటు కుల వివక్షత చూపాడని స్థానిక ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది.

# పోటీ పోటీగా పంచాయితీ వేలాలు..

**- స్వల్పంగా పెరిగిన పంచాయితీ ఆదాయం..**



**కోసిగి, మార్చి 24, ప్రభాతవార్త :** 2023-24 ఆర్థిక సంవత్సరంనకు గానూ పంచాయితీకి ప్రధాన ఆదాయ వనరులైన మార్కెట్ వేలాలు పోటీపోటీగా జరిగాయి.. దీంతో పంచాయితీ ఆదాయం స్వల్పంగా పెరిగింది. రాజకీయ జోక్యం లేకుండా జరిగిన ఈ వేలాల్లో కాంట్రాక్టర్లు పోటీ పడ్డారు.. శుక్రవారం కోసిగి మేజరు గ్రామ పంచాయితిలో సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ అధ్యక్షతన, ఆదోని డివిజనల్ పంచాయతీ అధికారిణి నూర్జహన్ ఆధ్వర్యంలో జరిగిన మార్కెట్ వేలాలకు ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపీపీ లవకుశ ఈరన్న, ఇవోపిఆర్ఆర్‌డి సిరాజుద్దీన్ మేజరు పంచాయతీ ఇంచార్జీ కార్యదర్శి చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు. ఈ వేలాలకు సంబంధించి ఎస్ఐ రాజారెడ్డి భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జరిగిన వేలాల్లో ముందుగా వారపు సంతమార్కెట్ కోసం ముకుంద కృష్ణమూర్తి, నాడుగేని నరసమ్మ, చింతలగేని నర్సారెడ్డిలు పోటీ పడ్డారు. ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ ధర రూ.2లక్షలు కాగా పోటీలో నాడుగేని నరసమ్మ రూ.2,75,000లకు దక్కించుకున్నారు.. ఇదే సంతమార్కెట్ వేలం గతంలో రూ.3లక్షల 5 వేలకు పలికింది. కాగా ఈసారి దాదాపు రూ.30 వేలు ఆదాయం పంచాయితీకి తగ్గింది.. ఇక బండిమెట్టకు సంబంధించి వేలం పోటీలు హోరాహోరీగా కొనసాగాయి.. అయితే హోలగుంద కోసిగయ్య, ముకుంద కృష్ణమూర్తి, నాడుగేని అయ్యన్న, చింతలగేని నర్సారెడ్డిల మధ్య ఈ వేలం పాట హోరాహోరిగా కొనసాగింది.. నాడుగేని అయ్యన్న ఒకేసారి రూ. 17 లక్షల 40వేలకు పాడి బండిమెట్టను స్వాధీనం చేసుకున్నాడు..ఇదే బండిమెట్ట గతంలో రూ.16 లక్షల 72 వేలకు పాడారు. కాగా ఈ సారి రూ.88 వేలకు ఎక్కువగా పాడి కైవసం చేసుకున్నారు. ఇక చిన్న కమేలకు సైతం ఈ సారి పోటీకి రాలేక పోయారు దీంతో ముస్లీం వర్గీయులకు చెందిన వారే రూ.28వేలకు పాడి దీనిని కైవసం చేసుకున్నారు...ఇదే చిన్న కమేలా గతంలో రూ.26వేలకు పలికింది. ఇక పెద్ద కమేలాకు గతంలో పోటీ చేసిన వారు సరైన సమయంలో వేలం నగదును పంచాయితీకి చెల్లించకపోవడంతో దానిని రద్దు చేయాలని తీర్మాణించుకున్నారు. అయితే కొంత మంది ముందుకు వచ్చి పెద్ద కమేలాను వేలాం వేయాలని కోరడంతో పంచాయితీ అధికారుల సమ్మతంతో పెద్ద కమేలాను వేలం వేయగా దీనికి కూడా తీవ్ర పోటీ ఏర్పాడింది, దీంతో సంజిపోగు అయ్యప్ప అనే వ్యక్తి రూ.80 వేలకు పాడి దీనిని కైవసం చేసుకున్నాడు..గతంలో దీనిని రూ.95వేలకు పాడారు. దీంతో గతంలో జరిగిన పంచాయితీ వేలాలకు సంబంధించి మొత్తం రూ.20,98,000లు పోటీదారులు పోటీలో కైవసం చేసుకోగా, ఈసారి మాత్రం అది కాస్తా పోటీపోటీగా జరిగి రూ.21 లక్షల, 23వేలు వేలాలు జరిగాయి. అంటే సుమారు రూ. 25 వేలు అదనపు ఆదాయం పంచాయితీకి సమకూరింది..ఈ సందర్భంగా సర్పంచ్ అయ్యమ్మ మాట్లాడుతూ పంచాయితీ వేలాలు ద్వార సమకూరిన ఆదాయంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతామని, ముఖ్యంగా పంచాయితికి సంబంధించి వాణిజ్య సముదాయాన్ని నిర్మించి వాటిని అద్దెలకు ఇచ్చి పంచాయితీ ఆదాయాన్ని పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాణిక్యరాజు, నాడుగేని నాగరాజు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## అవగాహనతోనే టిబి నియంత్రణ సాధ్యం

:- వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్

**తుగ్గలి,మార్చి 24,ప్రభాతవార్త :** క్షయవ్యాధిపై అవగాహనతోనే రోగి ప్రాణాలను కాపాడడంతో పాటు వ్యాప్తిని నియంత్రించగలమని తుగ్గలి వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తుగ్గలిలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా తుగ్గలి పిహెచ్‌సి పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఉమా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ క్షయవ్యాధి నివారణ అనేది సమాజంలోని అందరి భాధ్యతగా భావించాలన్నారు. టీబీ బ్యాక్టీరియా సాధారణంగా దగ్గు,తుమ్ముల సమయంలో గాలిలోకి విడుదలయ్యే చిన్న బిందువుల ద్వారా ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందన్నారు. టిబి వ్యాధి ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు, మాట్లాడినప్పుడు, తుమ్మినప్పుడు, పాడినప్పుడు, నవ్వినప్పుడు సమీపంలోనే ఉన్న వ్యక్తులకు సోకే ప్రమాదం ఉందన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు 2వారాలకు పైగా తీవ్ర దగ్గు ఛాతిలో నొప్పి,కఫంతో కూడిన దగ్గు,శ్లేష్మంలో రక్తం అలసట లేదా బలహీనత ఆకలి లేకపోవడం, చలి,జ్వరంరాత్రిపూట చెమటలు ఉన్నట్లయితే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్మోహన్,సుధాకర్‌గౌడ్,అంగడి లోకేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు చందునాయక్,వైద్య సిబ్బంది,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నిర్మూలనపై ర్యాలీ

**పగిడ్యాల, మార్చి 24, ప్రభాతవార్త :** జాతీయ క్షయవ్యాధి నిర్మూలనపై శుక్రవారం పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మోహన్ మాట్లాడుతూ క్షయలో దగ్గిన నప్పుడు తుమ్మినప్పుడు క్షయ క్రిములు గాలిద్వారా ఇతరులకు వ్యాపిస్తుందన్నారు.2వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం ఆకలి తగ్గడం ఉమ్మిలో రక్తం పడటం మొదలగు లక్షణాలు ఉన్నవారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలన్నారు. అన్నిప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా గళ్ళపరీక్ష, ఎక్స్‌రే తీయించి కోవచ్చన్నారు. క్షయ వ్యాధి ఉన్నవారికి 6 నెలలు సరిపడే ఖరీదైన మందులుఉచితంగా 6 నెలలు క్రమం తప్పకుండా వాడితే క్షయవ్యాధి పూర్తిగా నయమవుతుందన్నారు. క్షయవ్యాధి గ్రస్తునికి చికిత్స సమయంలో నెలకు రూ.500లు పోషకాహారం కోసం ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. మందులు మింగిందిని పర్యవేక్షకులకు రూ.1000 నుండి రూ.5000 లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలలో క్షయవ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి రూ. 500లు పారితోషికం ఇవ్వడం జరుగుతుందన్నారు. క్షయవ్యాధిగ్రస్తుల కుటుంబసభ్యులు క్షయవ్యాధి సోకకుండా క్షయవ్యాధి మందులు 4-6 నెలలు వాడాలని వైద్యాధికారి మోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామసుబ్బయ్య,సూపర్ వైజర్ రాఘమ్మ, ఆరోగ్యకార్యకర్తలు,ఆశాకార్యకర్తలు, సచివాలయం ఎఎన్ఎం పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు

**హోలహర్వి,మార్చి 24,ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఎంఈఓ ఈరన్న అన్నారు. శుక్రవారం మండలంలోని గూళ్యం,విరుపాపురం గ్రామాల్లో వారు జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. భోజనంలో నాణ్యత విషయంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రోజువారిగా మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజనం కలుషితం కాకుండ వంట గదిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థుల హాజరు శాతం,రికార్డులు పరిశీలించారు. పాఠశాల సమస్యలు ఏమైన ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. వారి వెంట హెల్ప్ వేర్ అసిస్టెంట్లు సుబ్బరాయుడు,మల్లికార్జున,ఉపాధ్యాయులు ఉన్నారు.

## విద్యార్థి,యువతకు భగత్‌సింగ్ పోరాట జీవితం స్ఫూర్తిదాయకం

**ఆలూరు,మార్చి 24,ప్రభాతవార్త :** విద్యార్థి,యువతకు భగత్‌సింగ్ పోరాట జీవితం స్ఫూర్తిదాయకమని,భగత్‌సింగ్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు మునిస్వామి అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో 92వ వర్థంతి సభను నిర్వహించారు. ముందుగా భగత్‌సింగ్,రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ భగత్‌సింగ్ 1907 సెప్టెంబరు 28న లాహోర్ సమీపంలోని బంగా అనే గ్రామంలో కిసాన్ సింగ్,విద్యావతి దంపతులకు జన్మించారన్నారు. జాతీయ భావాలు,పోరాట సంప్రదాయం కలిగిన కుటుంబం సర్దార్ భగత్‌సింగ్‌దని అన్నారు. బ్రిటీష్ వలసదారుల దోపిడి పరిపాలనను పారదోలి భారతదేశాన్ని విముక్తి చేయడం కోసం జరిగిన జాతీయ ఉద్యమంలో అనేక మంది బలిదానాలు చేశారని అందులో విప్లవ విద్యార్థి యువజనలు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని,జైళ్లను, లాఠీలను,తూటాలను.ఉరితాడులను చిరునవ్వులతో ముద్దాడిన సర్దార్ భగత్ సింగ్ విప్లవ ధృవతార అని కొనియాడారు. బ్రిటీష్ పాలన పోవడమే కాదు ఒక మనిషిని వేరొక మనిషి దోచుకొనుటకు వీలులేని న్యాయ సమ్మతమైన, సాంఘీక,రాజకీయ,ఆర్థిక వ్యవస్థ కావాలని భగత్‌సింగ్ అతని అనుచరులు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. అతి చిన్న వయసులో పోరాటాల వైపు ఆకర్షితులై దేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన భారతమాత ముద్దుబిడ్డ,విప్లవ యువ కెరటం భగత్‌సింగ్ అని పేర్కొన్నారు. నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సమాజంలో అసమానతలను పెంచి పోషిస్తూ దేశ ప్రజల సొమ్మును ఆదాని, అంబానీలకు కట్టబెడుతూ ప్రజల మధ్య కులం,మతం పేరుతో చిచ్చుపెడుతూ సర్దార్ భగత్‌సింగ్ కలలుగన్నటువంటి దోపిడి లేని సమాజాన్ని విచ్చిన్నం చేస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నాయని కావున దేశంలోని విద్యార్థులు,యువకులు సర్దార్ భగత్‌సింగ్ ఆశయాలను పునికి పుచ్చుకుని దోపిడి లేని సమాజం కోసం ఉద్యమించాలని అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఉగాది రాము యాదవ్,ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నాయకులు మోహన్ నాయక్,దుర్గా నాయక్,మల్లికార్జున,రాజేష్,ఫజిల్,శ్రీకాంత్,ఉమేష్, సాయికుమార్, వంశీ,దుర్గా నాయక్,మల్లీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కార్యకర్త,ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**ఆలూరు,మార్చి 24,ప్రభాతవార్త :** ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆలూరు పరిధిలో ఆలూరు,ఆస్పరి,చిప్పగిరి మండలాల్లోని అర్హులైన మహిళలు అంగన్‌వాడి కార్యకర్త,ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఒ లలిత తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని అంగన్‌వాడి కార్యకర్తలు 0,అంగన్‌వాడి ఆయా 1,అరికెర-3 ఎస్‌టి(83),ఆస్పరి మండలంలోని అంగన్‌వాడి కార్యకర్త 0,ఆయా 1 ముత్తుకూరు-2 ఈడబ్ల్యుఎస్(73),చిప్పగిరి మండలంలోని అంగన్‌వాడి కార్యకర్త గుమ్మనూరు బిసిఇ(18),ఆయా ఏరూరు 1 ఒసి(86),అంగన్‌వాడి కార్యకర్తకు కావాల్సిన అర్హతలు అభ్యర్థి తప్పనిసరిగా పదవ తరగతి ఉత్తీర్ణత అయ్యుండాలి,1-7-2022నాటికి 21సం॥లు వయసు నిండి 35సం॥లు వయసులోపు వారు ఉండాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా వివాహితురాలై మరియు స్థానిక వివాహితురాలై ఉండాలన్నారు. ఎస్‌సి,ఎస్‌టి జనసమూహ ప్రాంతాల్లో అభ్యర్థులు 21సం॥లు నిండిన వారు లేనిచో 18సం॥లు నిండిన వారిని పరిగణలోకి తీసుకోబడునన్నారు. అంగన్‌వాడి కార్యకర్తకు కావాల్సిన అర్హతలు అభ్యర్థి తప్పనిసరిగా 7వ తరగతి ఉత్తీర్ణత అయ్యుండాలి లేనియెడల తదుపరి ఎక్కువ విద్యార్హత వారికి ప్రాధాన్యత ఇవ్వబడునన్నారు. 1-7-2022నాటికి 21సం॥లు వయసు నిండి 35సం॥లు వయసులోపు వారు ఉండాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా వివాహితురాలై మరియు స్థానిక వివాహితురాలై ఉండాలన్నారు. 21సం॥లు లేనిచో 18సం॥లు నిండిన వారిని తీసుకోబడునని తెలిపారు. పుట్టినతేదీ,వయసు,కుల,విద్యార్హత ధృవీకరణ పత్రాలు,ఎస్‌ఎస్‌సి మార్కులిస్ట్,టిసి,ఎస్‌ఎస్‌సిలో చదివిన వారు మార్కులిస్టు,టిసి,నివాస కులధృవీకరణ,వితంతువు అయినచో భర్త మరణ ధృవీకరణ పత్రం,వికలాంగులు అయినచో పిహెచ్ సర్టిఫికెట్ తదితర దరఖాస్తు వెంట ధ్రువపత్రంలో జిరాక్స్ కాపీలను జతపరిచి ఈ నెల 25నుండి 29వ తేదీ సాయంత్రం 5గంటల లోపు సిడిపిఒ కార్యాలయం నందు సమర్పించాలని కోరారు.

## అలారుదిన్నెలో అనుమానితపు డెంగ్యూ కేసు

**దేవనకొండ,మార్చి 24,ప్రభాతవార్త :** మండల పరిధిలోని అలారుదిన్నె గ్రామంలో నివసిస్తున్న 12సం॥ల బాలికకు డెంగ్యూ కేసు లక్షణాలు ఉండడంతో అనుమానితపు డెంగ్యూ కేసు గుర్తించినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం గ్రామంలోని బాలిక ఇంటిని సందర్శించి ఇంటి పరిసరాల్లో దోమకు సంబంధించిన లార్వా మిగతా దశలను పరిశీలించగా ఎక్కడ లార్వా లక్షణాలు అగుపించలేదన్నారు. డ్రైడే ఆ ప్రాంతంలో నిర్వహించి కాలనీవాసులు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామ్‌మోహన్,ఏఎన్ఎం ఈరమ్మ,ఎంఎల్‌హెచ్‌పి,ఆశాలు పాల్గొన్నారు.

## టి.డి.పి.గెలుపు సంబరాలు

**కొత్తపల్లి,మార్చి 24,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పంచుమర్తి అనురాధ అనూహ్యయంగా విజయం సాధించడంతో టిడిపి సంభరాలు చేశారు. శుక్రవారం కె.వి.శివారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి బాణాకాల్చి స్వీట్లను పంపిణి చేశారు, ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు వైకాపాకు 2024లో ఓటమి తప్పదని అధికారం చేపట్టేది తెలుగుదేశం అని వారు తెలిపారు. లింగస్వామిగౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, మోహన్, లింగన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టిబి వ్యాధి నివారణకు అధికారుల సూచనలు పాటించాలి



**మాధవరం(మంత్రాలయం),మార్చి 24,ప్రభాతవార్త:** సమాజంలో టిబి వ్యాధి నివారణకు వైద్యాధికారులు తెలియజేసే సూచనలు తప్పకుండా పాటించాలని మాధవరం ఏఎన్ఎం రాగమ్మ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని మాధవరం గ్రామ సచివాలయం వద్ద జాతీయ టిబి వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలతో టిబి వ్యాధిపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భగా రాగమ్మ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు అధికారులు ఇచ్చే మందులను పూర్తికాలం వాడాలని తెలిపారు.ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో క్షయ వ్యాధికి సంబంధించి అన్ని రకాల పరీక్షలు,చికిత్స పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు.కాబట్టి గ్రామంలో ప్రతి ఒక్కరు టిబి వ్యాధిపై అపోహలు పెట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్,ఎంఎల్‌హెచ్‌పి సంయుక్త,ఆశా వర్కర్లు పుష్పావతి,రాధ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయవ్యాధిపై ర్యాలీ

**దేవనకొండ,మార్చి 24,ప్రభాతవార్త :** ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణజ్యోతి మాట్లాడుతూ రెండు వారములకు మించి దగ్గు ఉంటే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. అలాగే వైద్య సిబ్బంది కూడా క్షయవ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఈశ్వరయ్య,మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిబాబా, సూపర్‌వైజర్స్ రామ్మోహన్,హనుమంతమ్మ,ఉమాభాయి, శ్రీధర్,ఫార్మాసిస్టు,భాషావలి,ల్యాబ్ టెక్నీషియన్ నాగేశ్వరరావు,ఏఎన్ ఎంలు వెంకటమ్మ, మాదమ్మ,ఎంఎల్‌హెచ్‌పిలు వినీత,విద్య,శ్రీవాణి,సిబ్బంది పాల్గొన్నారు.

## అంకాళమ్మ వారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి24,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం,విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది.ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం,విశేష అర్చనలు,పుష్పాలంకరణ,కుంకుమార్చనలు జరిపించబడాయి.కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం,ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా,ఎడమ వైపున పానపాత్ర,త్రిశూలం ఉన్నాయి.కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను,కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం,హరిద్రోదకం, కుంకుమోదకం,గందోదకం,పుష్పోదకం,విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

:- ఐసిసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోటమలిగే ఆనంద్

**ఆలూరు,మార్చి 24,ప్రభాతవార్త :** దళిత క్రైస్తవులను ఎస్‌సిలుగా అసెంబ్లీలో తీర్మాణం చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఇండియన్ క్రిస్టియన్ రాష్ట్ర కౌన్సిల్ అధ్యక్షులు (ఐసిసి) డాక్టర్ కోటమలిగే ఆనంద్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దళితులు వేరేమతంలోకి మారినంత మాత్రాన వారి జీవన స్థితిగతులు మారవని,కులం కూడా మారదని ఇది అందరికి తెలిసిన విషయమని ఆనంద్ అన్నారు. దీనికి అందరు మద్దతిచ్చి సహకరించాలని కోరారు. ఎస్‌సిలకు ఏవైతే సదుపాయాలున్నాయో దళిత క్రైస్తవులకు వర్తింపచేయాలని ఆయన పేర్కొన్నారు.

## రంజాన్ మాసాన్ని పవిత్రంగా జరుపుకోవాలి : ఎస్ఐ

**మంత్రాలయం,మార్చి 24,ప్రభాతవార్త:** ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే రంజాన్ మాసాన్ని పవిత్రంగా జరుపుకోవాలని ఎస్ఐ వేణుగోపాల్‌రాజు అన్నారు.శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ముస్లిం సోదరులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ముస్లిం సోదరులు,హైందవ సోదరులతో సోదరభావం కలిగి ఉండాలని సూచాంచరు.శ్రీరామ నవమి పర్వదినం కూడా వస్తున్నందున ముస్లిం సోదరులు కూడా సహకరించాలని కోరారు.సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ అవగాహన సదస్సు

**వెలుగోడు,మార్చి 24,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని అంగన్వాడీ 3వ కేంద్రంలో పోషణ్ పక్వాడలో బాగంగా ఈ నెల 20 నుండి ఏప్రిల్ 3వ వరకు జరిగే పోషణ్ పక్వాడ కార్యక్రమంలో బాగంగా ఐ.సి.డి.యస్. సూపర్‌వైజర్ కవిత అవగాహన సదస్సు నిర్వహించారు. మార్చి నెలలో బరువుతీసిన పిల్లలు ఎవరైతే సామ్, మామ్ వచ్చారో వారి తల్లులను పిలిపించి వారి పిల్లవాని పరిస్థితి విరించి నార్మల్ స్థితికి రావడానికి తసుకోవాల్సిన ఆహార పదార్థాల గురించి వివరించారు. ఆరు నెలల నుండి 3ఏళ్ళ పిల్లలకు బాలామృతం ఎలా తినిపించాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం రాజేశ్వరి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గర్భవతులు, బాలింతలు, కిశోరబాలికలు పాల్గొన్నారు.

## జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

**ఆలూరు,మార్చి 24,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టినందుకు పట్టణంలో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహం ముందు జగన్ చిత్రపటాన్ని ఉంచి వైకాపా,వాల్మీకి నాయకులు ఎంపిపి భర్త శ్రీధర్,రిటైర్ట్ ఎమ్మార్వో మాధన్న,వార్డుమెంబర్ వరుణ్,హనుమయ్యలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా 70సం॥ల నుండి వాల్మీకులు ఎదుర్కొంటున్న చిరకాల స్వప్నమైన ఎస్‌టి రిజర్వేషన్ కోసం పోరాడుతున్నారన్నారు. సిఎం జగన్ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడంతో సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరికలు



**నందికొట్కూరు,మార్చి 24,ప్రభాతవార్త:** పట్టణంలోని ఎ.బి.యం.పాలెం కాలనీకి చెందిన దాదాపు 30 బొల్లెద్దుల కుటుంబాలు నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. శుక్రవారం అల్లూరు గ్రామంలోని మాండ్ర స్వగృహంలో బొల్లెద్దుల జంబులయ్య,శేఖర్ ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద జంబులు, బాలస్వామి, బాస్కర్, రమణలు పాల్గొన్నారు.

## అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి24,ప్రబాతవార్త :** చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున(ఏ రోజుముందుగా వస్తే ఆరోజు)శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం.ఈ సంవత్సరం ఏప్రిల్11న ఈ కుంభోత్సవం నిర్వహించడం జరుగుతుంది. అమ్మవారికి సాత్వికబలి నిర్వహించేందుకు(కొబ్బరికాయలు,గుమ్మడికాయలు, నిమ్మకాయలు,మొదలైనవి సమర్పించడం)ఈ కుంబోత్సవం జరిపించడం ఆనవాయితి.కుంబోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రదాన ఘట్టం.కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకోని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా శుక్రవారం రోజున అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి,ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది.తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాదికారి హరిదాసు, పరవేక్షకులు శివప్రసాద్,అర్చకస్వాములు పాల్గోన్నారు.

## క్షయ వ్యాధిని త్వరగా గుర్తిస్తే నిర్మూలన చేయవచ్చు

**నందికొట్కూరు,మార్చి 24,ప్రభాతవార్త:** క్షయ వ్యాధిని త్వరగా గుర్తించి తగు వైద్యం చేయకలిగినట్లైతే 2025 నాటికి దానిని నిర్మూలన చేయవచ్చునని డాక్టర్.రాయుడు, డాక్టర్,కృష్ణమూర్తి, డాక్టర్, శైనిప్రియాంక, డాక్టర్.ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సంధర్భంగా స్తానిక యుపిహెచ్ నుండి ఎన్జీఓ భవనం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన డాక్టర్.రాబర్ట్ కాక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం డాక్టర్లు మాట్లాడుతు క్షయ వ్యాధిని త్వరగా గుర్తించకపోతే ఎం.డి.ఆర్.గా మారి ప్రమాదకరంగా ఉంటుందని, రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం ఉన్నట్లైతే టి.బి.లక్షణాలు గుర్తించ వచ్చునన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలి, రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలని అప్పుడే టిబి బారిన పడకుండ ఉండోచ్చుని, ఒకప్పుడు క్షయ వ్యాధి అంటే భయపడేవారని, అయితే ప్రస్తుతం ఆరు నెలలు మందులు వాడితే పూర్తిగా నయం అవుతుందన్నారు. డాక్టర్.రాబర్ట కాక్ జ్ఞాపకార్థం మార్చి 24న ప్రపంచ క్షయ దినోత్సవం జరుపుకుంటున్నామని ల్యాబ్ టెక్నిషన్, ఏపి ఎన్జీఓ సంఘం కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ చక్రపాణి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయలను, రిజర్వేషన్ల పేరుతో విభజించడం తగదు

**- 31 మంది ఎంపీలతో పార్లమెంటులో పోరాడి అనుమతులు ఇప్పించు**

**- ముఖ్యమంత్రికి బిసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సవాల్**



**నంద్యాల టెక్కె, మార్చి 24, ప్రభాతవార్తః** రాష్ట్రంలోని బోయలను, వాల్మీ కులను మూడు భాగాలుగా విభజించి మూడు రాజధానులంటూ మభ్యపెట్టి రిజర్వేషన్ల పేరుతో విభజించడం ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి తగదని టిడిపి రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి బి గోవిందనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం విలేఖరులతోల మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో 2017లోనే అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపడం జరిగిందని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం అసెంబ్లీలో తీర్మానం పెట్టి కేంద్రానికి పంపడం కంటితుడుపు చర్య అని పేర్కొన్నారు. ఈప్రభుత్వంలో వాల్మీకి బోయలను మభ్యపెట్టడం తప్ప ఒరిగింది ఏమిలేదని పేర్కొన్నారు. తన 31 మంది ఎమ్మెల్యేలతో పార్లమెంటులో డిమాండ్ చేసి ఒత్తిడి తీసుకువచ్చి ప్రధాన మంత్రి మోధీతో మాట్లాడితే తప్పా వాల్మీకి బోయలకు ఎస్టీ కులంలో చేరే అవకాశమే లేదన్నారు. ప్రధాన మంత్రిని ఒప్పించి పార్లమెంటులో బిల్లు పెట్టాలని ఆయన కోరారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చొరవ తీసుకొని పార్లమెంటులో అత్యధిక ఎంపీలున్న పార్టీలన్ని ఏకమై వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషిచేయాలని ఆయన కోరారు. వాల్మీకి బోయలు మేల్కోని రాష్ట్రంలో ఉన్నటువంటి అందరు ఒక్కటై నినదించకపోతే ఈజాతి చాలనష్టపోవడం జరుగుతుందని ఐక్యమత్యంతో పోరాడి ఎస్టీ రిజర్వేషన్‌సాధించుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో పలువురు బిసి సంఘం నాయకులు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మైపర్ ఫార్మసీ కళాశాల యందు క్యాంపస్ డ్రైవ్

**కర్నూలు విద్య, మార్చి 24, ప్రభాతవార్తః** కర్నూలు నగరంలో ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాలలో మెడి అసిస్టెంట్ వారిచే 25వ తారీకు కూల్ క్యాంపస్ డ్రైవ్ జరుగుతుంది. ఈ జాబ్ మేళా యందు బి ఫార్మసీ, ఎం ఫార్మసీ చదివిన చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కలవు. వివిధ రకాలు ఉద్యోగాలకు ఎంపిక జరగనుంది. కార్యక్రమం మైపర్ ఫార్మసీ కళాశాలయ యందు నిర్వహించడం జరుగుతుంది. ఈకార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని కళాశాల డైరెక్టరు డా.సతీష్ కోరారు.

## పుట్టిన ఊరికి సేవచేయాలనే సంకల్పధ్యేయం

**నంద్యాల విద్య, మార్చి 24, ప్రభాతవార్తః** ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండాలనే నైజంతో సొంత ఊరికి, పుట్టిన ఊరికి సేవ చేయాలనే తలంపుతో ఆ గ్రామూనికి పట్టణంలో ఉన్న ప్రముఖ చిన్న పిల్లల వైద్యుడు డా.జూపల్లె రాకేష్‌రెడ్డి సేవలు అందించి ప్రముఖంగా నిలిచారు. ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా పుట్టిన ఊరికి వచ్చి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి అందరిని అబ్బురపరిచాడు. ఆగ్రామం ఒకనానొకప్పుడు ఫ్యాక్షన్‌తో విలవిలలాడింది. అయితే ఆగ్రామంలో జూపల్లె వంశీయులు అధిక సంఖ్యలో విద్యావంతులు, రాజకీయ చట్రంలో మొదటి నుంచి ఉండడం గ్రామంలో వారు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారు. సర్పంచ్‌గాను, ఎంపీటిసిగాను, జూపల్లె గోపాల్‌రెడ్డి పదవులు పొందారు. జూపల్లె వారసులైన వైద్యులు డా. రాకేష్‌రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి కూడ నంద్యాల్లో విద్యాసంస్థలు నెలకొలి ఎందరికో ఉచితంగా ప్రవేశాలు కల్పించి సేవలు చేసి అందరి మన్ననలు పొందారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆ గ్రామంలో ఉగాది పర్వదినం రోజున అనవాయితీగా ఘనంగా పండుగ జరుపుకునే వారు. కొన్ని సంవత్సరాలుగా పోలీసులు వద్దని నిషేదం విధించారు. గత రెండు సంవతరాలుగా గ్రామం లో పీస్ కమిటీ ద్వారా తిరిగి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజల అభిష్టంతో తిరిగి ఉగాది పండుగను జరుపుకుంటున్నారు. ఈసందర్బంగా డా. జూపల్లె రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ ఐక్యమత్యంతో గ్రామంలో ఈపండుగను అందరం కలిసి సజావుగా నిర్వహించుకుంటున్నామన్నారు. ఈసందర్బంగా బండ లాగుడు ఎండ్ల పందెములు ప్రారంభిచారు. కార్యక్రమంలో జూపల్లె ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మద్దిలేటి రెడ్డి, శేఖర్‌రెడ్డి, జూపల్లె భూపాల్‌రెడ్డి, జూపల్లె గోపాల్‌రెడ్డి, జూపల్లె జనార్థన్‌రెడ్డి, ఆదినారాయణ, సుంకులయ్య, జింకల కొండన్న, శ్రీనుతో పాటు పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**తుగ్గలి,మార్చి 24,ప్రభాతవార్త :** పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని జొన్నగిరి పశు వైద్యాధికారి బాలకృష్ణ ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన ఉచిత గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఇనాఫ్ పోగు ఉన్న ఎద్దులకు, ఆవులకు,గేదెలకు ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలను వేయడం జరుగుతుందన్నారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువులు సొంగ కార్చుకుంటూ జ్వరం రావడం కాలిగిట్టలలో,నోటిలో పుండ్లు ఏర్పడి మేత తేలిక చనిపోతాయన్నారు. పశువులకు గాలికుంటు టీకాలు వేయడం వల్ల ఎలాంటి వ్యాధులు రావన్నారు. కావున రైతులు తమ పశువులకు గాలికుంటు టీకాలు వేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది,రైతులు గంపల అశోక్,ప్రసాద్,గోవిందు తదితరులున్నారు.

## న్యాయవాదుల సంఘం ఎన్నికల ప్రక్రియ నామినేషన్ల పర్వం పూర్తి

**పత్తికొండ,మార్చి 24,ప్రభాతవార్త :** పత్తికొండ న్యాయవాదుల సంఘం ఎన్నికల ప్రక్రియ నామినేషన్ల పర్వం పూర్తయినట్లు ఎన్నికల అధికారి ఆవుల మైరాముడు,సహాయ అధికారులు ప్రసాద్ బాబు,మధుబాబులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల సంఘం అధ్యక్ష,ఉపాధ్యక్షులు,జనరల్ సెక్రటరీ,ట్రెజరర్,సెక్రటరీ కం లైబ్రేరియన్ పదవులకు సింగిల్ నామినేషన్ దాఖలు కావడం జరిగిందన్నారు. దాఖలైన నామినేషన్లు రేపు పరిశీలన అనంతరం ప్రకటిస్తామని ఎన్నికల అధికారి తెలిపారు.

## గోసంరక్షణ నిధికి దాత విరాళం



**శ్రీశైలంప్రాజేక్టు,మార్చి24,ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న గోసంరక్షణశాలకు హైదరబాద్‌కు చెందిన డి.మనోహర్‌రావు అనే దాత గొసంరక్షణ నిధికి శుక్రవారంనాడు రూ.1,00,000/-లను విరాళంగా పర్యవేక్షకురాలు హిమబిందుకు అందజేసారు.కాగా విరాళం అందజే సిన దాతను దేవస్థానం తరుపున శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదా లను అందజేసారు.

## గ్రామపెద్దలకు సన్మానం

**ఆలూరు రూరల్,మార్చి 24,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండల పరిధిలోని వందవాగిలి గ్రామంలో గ్రామపెద్దలకు శుక్రవారం సన్మానం చేశారు. స్థానిక దుర్గాదేవి దేవాలయంలో గ్రామపెద్దలైన చిదానందప్ప,గంగమ్మలకు ఏఎస్ఐ సురేష్,అన్నపూర్ణమ్మలు శాలువా,పూల మాలతో సత్కరించి సన్మానం చేశారు. ఉగాది పండుగ పండుగ రోజు దుర్గాదేవి రథోత్సవం విజయవంతం కావడంతో గ్రామపెద్దలు చిదానందప్ప,గంగమ్మలను సన్మానించినట్లు ఏఎస్ఐ సురేష్ తెలిపారు. అలాగే సర్పంచ్ భర్త శేషన్న,మేలిగిరి తిమ్మన్న, మల్లి,శేషన్న,మేకల జయన్న,గాదిలింగప్ప,నాగప్పలను మాల శేషప్ప,మాల లక్ష్మన్న,మాల మల్లికార్జున,మాల చెన్నబసప్ప,మాల తాయప్ప,మాల బసప్ప, మాల బసప్పలు శాలువా,పూలమాలతో సన్మానించారు. అంతకుముందు దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

